రాతపరీక్షను రద్దుచేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం

మానవహారంతో ఏఎన్ఎంలు నిరసన తెలుపుతున్న దృశ్యం

- **ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి**

నాగర్కర్నూల్ రూరల్, డిసెంబరు 21 : వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేసి రాత పరీక్షలు రద్దు చేయాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షుడు ఫసియోద్దీనన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మానవ హారం నిర్వహించి డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని అనేక పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేసిన సందర్భంగా ప్రభుత్వం పోరాటాలకు తలొగ్గి త్రిసభ్య కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ కనీసం చర్చలు కూడా జరపకుండా మళ్లీ కొత్తగా ఏఎన్ఎంల నియామక నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రామయ్య, జేఏసీ నాయకులు పర్వీన్, సుగుణ, బాలమణి, శ్రీవిద్య, సావిత్రి పాల్గొన్నారు.

సీఆర్టీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- **గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్**

నాగర్కర్నూల్ టౌన్, డిసెంబర్ 21 : సీఆర్టీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందరి సమస్యలు పరిష్కారమ వుతాయని, సమన్యాయం జరుగుతుందని భావించారు. కానీ ఏడాది కాలం పూర్తయినా ఎవరి సమస్య పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఆర్టీలుగా ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న ఉద్యోగులు 13 ఏండ్ల నుంచి పనిచేస్తున్న మినిమం కుటుంబం గడిచేజీతాలు కూడా లేక కుటుంబమంతా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఆర్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్, నాయకులు ఆంజనేయులు, నోకియా, నరేశ్, భరత్‌రాజు, సరళ, లక్ష్మి, కవిత తదితరులు ఉన్నారు.

11నుంచి టీటీసీ కోర్సులకు పరీక్షలు

- **డీఈవో రమేశ్‌కుమార్**

నాగర్కర్నూల్ టౌన్, డిసెంబర్ 21 : టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులు అయిన డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ, టైలరింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు వచ్చే 2025 జనవరి 11 నుంచి 17వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు జిల్లా కేంద్రంలోనే జరుగుతాయని డీఈవో రమేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ లోయర్ పరీక్ష 11వతేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. హయ్యర్ పరీక్ష జనవరి 12వతేదీ ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అదేవిధంగా డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్ష జనవరి 11వ తేదీ నుంచి జనవరి 17వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీటీసీ కోర్సుల పరీక్షలు రాసే అభ్యర్థుల యొక్క హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి పొందాలని కోరారు. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కుట్టు మిషన్‌ను వెంట తీసుకొని రావాలని తెలిపారు.

తరుగుపేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీఎం బృందం

పెంట్లవెల్లి, డిసెంబర్ 21 : ధాన్యం కొను గోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను ప్రభుత్వం మోసగిస్తున్నదని జిల్లా సీపీఎం నాయకులు ఈశ్వర్ ఆరోపించారు. శనివారం పార్టీ ప్రతినిధి బృందంతో కలసి పెంట్లవెల్లిలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టించి పంటపండిస్తే తరుగుపేరుతో 40కేజీలకు 300 గ్రాములు అదనంగా ధాన్యాన్ని కాంటచేసి రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అనంతరం తాసీల్దార్ జయంతికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతు, శ్రీనివాస్, తిమ్మస్వామి, రాము, సురేశ్, అబ్దుల్లా ఉన్నారు.

కొనసాగుతున్న ఇండ్ల సర్వే

చారకొండ, డిసెంబర్ 21 : ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు మొబైల్ అన్ లైన్ నమోదు సర్వే మండలంలో కొనసాగుతుంది. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి గణేశ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, డిసెంబర్ 21 : మండలంలోని అంతారం, ఎట్టిదాన్‌పల్లిలో శనివారం ఎంపీడీవో బ్రహ్మచారి సందర్శించారు. పోలింగ్ స్టేషన్స్, అంతారం స్కూల్లో మధ్యాహ్న భోజనం, నర్సరీ ప్రొగ్రెస్ పనులను, ఇండ్లస్థలాల సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ పోస్టర్ల ఆవిష్కరణ

అచ్చంపేట, డిసెంబర్ 21 : ఈ నెల 23,24,25 తేదీల్లో సిద్ధిపేటలో నిర్వహించనున్న ఏబీవీపీ రాష్ట్ర 43వ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. శనివారం పట్టణంలోని చైతన్య, ప్రగతి కళాశాలలో విద్యార్థులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్జున్, గణేశ్, అనిల్, కృష్ణ పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

చారకొండ, డిసెంబర్ 21 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి మండలంలోని సారంబండతండా సమీపంలో అదుపు తప్పి బైక్ నుంచి కిందపడి నార్కట్‌పల్లికి చెందిన యువతి పావని మృతి చెందడంపై యాదాద్రి భవనగిరి జిల్లా వలిగొండ మండలం గొల్లెపల్లికి చెందిన వెలకుర్తి హర్షవర్ధన్‌చారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షంషొద్దీన్ శనివారం పేర్కొన్నారు. యువకుడు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా బైక్‌నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని తన కుతూరు మృతి చెందిందని ఆమె తండ్రి యాదయ్య శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు వివరించారు.

జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలి

వెల్దండ, డిసెంబర్ 21 : పిల్లలు ఆరోగ్యంగా పెరగాలంటే జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలని ఎంఈవో చంద్రుడు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆహార్యోత్సవాల్లో భాగంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

కార్యక్రమంలో హెచ్ఎంపావని, ఉపాధ్యాయులు ఉన్నారు.

PUBLIC NOTICE

This is to inform General Public, under Instructions of my client namely Uduthala Balagoud s/o Bheemaiah goud, age: 56 yrs, Occ Agrl, r/o H.No.3-35, Gunthakoduru village of Tadoor Mandal, Nagarkurnool District,that my client has got ownership over the Plot No.32 admeasuring 200 Sq.yds equivalent to 167.22 Sq.mts, in Sy. No.106 at Naganool village sivar of Nagar kurnool Mandal, by virtue of Regd.Gift Settlement deed No.826/2017, dt. 27-2-2017, and he has lost/misplace the original Link document i.e.Regd.Sale1065/1993, dt. 22-3-1993, registered at SRO, Nagarkurnool of said open plot, while he was proceeding from his house to Nagarkurnool, on 16-12-2024, and it could not be traced out, despite of all efforts. My client requests to hand over the original Regd.Sale deed No.1065/1993, dt. 22-3-1993, to my client, if it is traced out. That my client Intends to obtain loan over the property covered under the Regd.Gift Settlement deed No.826/2017, dt.27-2-2017, and certified copy of link document i.e. Regd.Sale deed No.1065/1993, dt. 22-3-1993, along with other documents, from the State Bank of India, Kalwakurthy Branch, Nagar kurnool District. My client hereby invites objections or claims if any over the above said property covered under missed link document i.e Regd.Sale deed No.1065/1993, dt. 22-3-1993, and original Regd.Gift Settlement deed No. 826/2017, dt. 27-2- 2017, along with some other documents, within seven(7) days from the date of this publication, and thereafter no claims or objections will be entertained, and the State Bank of India, Kalwakurthy Branch will proceed further to grant loan to my client based on the title documents available.

S. SHYAM PRASAD RAO, B.A., LL.M.
Advocate & Public Notary,
Nagarkurnool Town & Dist. Cell: 9440249872

గణితంలో పట్టుసాధిస్తేనే భవిష్యత్తు

- **గణిత దినోత్సవంలో డీఈవో రమేశ్‌కుమార్**

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 21 : అన్నిశాస్త్రాలతో పాటు గణిత శాస్త్రంలో పట్టు సాధించగలిగితే ఉన్నత లక్ష్యాలను సునాయాసంగా చేరుకుంటామని డీఈవో రమేశ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని మార్చాలలో నిర్వహించిన మ్యాథ్స్ ల్యాబ్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనను వీక్షించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు డీఈవోను మెమెంటోను అందించి శాలువాతో సత్కరించారు. పట్టణంలోని వీబీస్ పాఠశాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలలో నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ప్రిన్సిపాళ్లు, ఉన్నారు.

ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి

చారకొండ, డిసెంబర్ 21 : శ్రీనివాసరామానుజన్ జయంతిని మండలంలోని తుర్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం మహిపాల్‌నాయక్, ఉపాధ్యాయులు సంధ్యారాణిపాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 21 : శ్రీనివాస రామానుజ జయంతిని ఐనోల్ జెడ్పీఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణితంపై క్విజ్ నిర్వహించి బహుమతులను అందజేశారు. జీహెచ్ఎం బాలస్వామి, ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా మాథ్స్‌డే..

వెల్దండ, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో శ్రీనివాసరామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అధ్యాపకులు, విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

కల్వకుర్తిలో గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 21 : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ముష్టిపల్లిలో జెడ్పీ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ డీఈవో విజయ్‌కుమార్ రామానుజన్‌ను విద్యార్థులకు వివరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

నాగర్కర్నూల్ రూరల్, డిసెంబరు 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మ్యాథమేటిక్స్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రామరాజుయాదవ్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో ఐనోల్‌లో

నాగర్కర్నూల్ డిగ్రీకళాశాలలో..

పెద్దకొత్తపల్లిలో ఉన్నత పాఠశాలలో

చారకొండలో పాల్గొన్న విద్యార్థులు

కల్వకుర్తిలో డీఈవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా ప్రపంచధ్యాన దినోత్సవం

అచ్చంపేటలో యోగా గురువును సన్మానిస్తున్న ధ్యానసభ్యులు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 21 : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా పతాంజలి సమితి అధ్యక్షుడు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పతాంజలి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ మాట్లాడుతూ.. ధ్యానం, వ్యాయామంతో ప్రతి రోజు గంట సమయం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 21 : ప్రపంచధ్యాన యోగా దినోత్సవాన్ని శనివారం పట్టణంలోని జంగయ్య వ్యవసాయ క్షేత్రంలో రామలింగేశ్వర పిరమిడ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ శ్రీనివాసులును యోగాసభ్యులు సన్మానించారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, డిసెంబర్ 21 : మండలకేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు ఉపాధ్యాయులు వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమలపెంటలో..

దోమలపెంట డిసెంబర్21: మండలంలోని ఈగలపెంట డీఏవీ పాఠశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో

బిజినేపల్లి, డిసెంబర్ 21 : మండలంలోని పాలెం గ్రామంలో వ్యవసాయ కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన నిపుణులు రోజినా మస్తి మాట్లాడారు. కార్యక్రమంలో రజిత, స్రవంతి, శ్రీరామ్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో ధ్యానంపై వివరిస్తున్న ప్రతినిధి

దోమలపెంటలో ధ్యానంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

తైక్వాండో జిల్లాస్థాయి విజేతకు సన్మానం

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 21 : మండలంలోని మొలచింతలపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రావణి సీఎంకప్‌లో భాగంగా జిల్లాస్థాయిలో తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించడంతో పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం గఫూర్ ,కోచ్ మల్లేశ్ ఉపాధ్యాయులు షౌకత్‌అజ్జు, రాధిక పాల్గొన్నారు.

పరీక్షాప్యాడ్లు పంపిణీ

కల్వకుర్తి, డిసెంబర్ 21 : పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.12వేల విలువ గల పరీక్షా ప్యాడ్లను విద్యార్థినులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాఘవేందర్, రమేశ్ రాజశేఖర్‌రావు, జీహెచ్ఎం నిర్మల పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాజిపేట, డిసెంబర్ 21 : ఈనెల 28 నుంచి మూడు రోజులపాటు నల్గొండలో జరగనున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఎంఈవో సత్యనారాయణ శెట్టి, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నసీర్, శ్రీనివాసులు పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, శ్రీనివాస్, సమీర్, హారిక, అశోక్ పాల్గొన్నారు.

చిన్నారులపై అప్రమత్తంగా ఉండాలి

అమ్రాబాద్, డిసెంబర్ 21 : చిన్నారుల పట్ల తల్లిదండ్రులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ అన్నారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోనేరు సంస్థ ప్రతినిధులు అధ్యాపకులు చంద్రయ్య, గోపాల్, రాధ, ఆంజనేయులు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

చెంచు విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

అమ్రాబాద్, డిసెంబర్ 21 : గిరిజన చెంచు విద్యార్థులకు బ్యాగులు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని యూత్‌ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వటవర్లపల్లి, అప్పాపూర్, మల్లాపూర్‌లో అందజేశారు. కార్యక్రమంలో శివకుమార్, మల్లేశ్ పాల్గొన్నారు.

అలరించిన మాక్ అసెంబ్లీ

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 21 : శనివారం వీబీస్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు మాక్‌అసెంబ్లీ కార్యక్రమం పలువురిని అలరించింది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, కరెస్పాండెంట్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానలో సాధారణ ప్రసవాలు పెంచాలి

- **జిల్లావైద్యారోగ్య శాఖాధికారి స్వరాజ్యలక్ష్మి**

అంబటిపల్లిలో మందులను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారిణి స్వరాజ్యలక్ష్మి

లింగాల, డిసెంబర్ 21 : ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని, ప్రతిచిన్నారికి వ్యాక్సినేషన్‌లు తప్పనిసరిగా అందించాలని జిల్లా వైద్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. శనివారం లింగాలతో పాటు అంబటిపల్లి పీహెచ్‌సీలను తనిఖీచేసి ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, ప్రసవాల రికార్డులను పరిశీలించి వైద్యసిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో ప్రసవాలు పెంచాలని సూచించారు. వ్యాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూవిన్ ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదుచేయాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వైద్య సేవలు అందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం వహించిన శాఖాపరమైన చర్యలు తప్పవని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవికుమార్‌నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్, వైద్యాధికారులు రాజేశ్, పర్యవేక్షణ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాలు పొడిగించాలి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 21 : అసెంబ్లీ సమావేశాలను పొడిగించి రైతుభరోసా, రుణమాఫీపై చర్చను కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండువిడతలలో రైతుభరోసా అందించలేదని ఆమొత్తంతో పాటుగా హామీ ఇచ్చిన ప్రకారం రూ.7500 జమ చేసి ఇవ్వాలన్నారు. అసెంబ్లీలోరాజకీయ చర్చలు తప్ప ప్రజా సమస్యలు ఏవీ చర్చించలేదన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మల్లయ్య, శంకర్‌నాయక్, బాల స్వామి, బాల్‌రెడ్డి, కిశోర్ తదితరులు ఉన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా జంగయ్య నియామకం

వంగూరు, డిసెంబర్ 21 : యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రంగాపూర్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జంగయ్యను ఎన్నుకున్నారు. శనివారం నూతనకమిటీని ఎన్నికల పరిశీలకుడు వెంకట్రేశ్వర్లు, ఎన్నికలఅధికారి బాల్‌రాజ్ నేతృత్వంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగయ్య, ప్రధానకార్యదర్శిగా మల్లేశ్, ఉపాధ్యక్షులుగా దీప, రవీందర్, కోశాధికారిగా తిరుపతితో పాటు ఐదుమంది జిల్లా ప్రతినిధులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ శర్మ, మల్లయ్య, రాష్ట్ర సభ్యులు చిన్నయ్య పాల్గొన్నారు.

ఆశవర్కర్ల బస్సుజాతాను విజయవంతం చేయాలి

ఉప్పునుంతల, డిసెంబర్ 21 : రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుంచి 31 వరకు జరుగుతున్న ఆశవర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ వద్ద బస్సుజాతా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆశ వర్కర్లకు వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 24న జిల్లా కేంద్రంలో డిసెంబర్ 31న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకురాలు పద్మ, పార్వతమ్మ, లక్ష్మీ, రేణమ్మ పాల్గొన్నారు.

బస్సుజాతా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

అభివృద్ధి పనులను పరిశీలన

కల్వకుర్తి, డిసెంబర్ 21 : పట్టణంలో 13వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతగా, సకాలంలో చేపట్టాలని గుత్తేదారుకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తహేర్ అలీ, ముజీబ్, షకీల్ కాలనీవాసులు విశ్వనాథం, రామస్వామి, సోమనాథం, బుచ్చయ్య, శివ, వేణు, సింహయ్య,యాహియా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భీస్వ ఎన్నిక

అచ్చంపేట, డిసెంబర్ 21 : తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జేఏసీ డివిజన్ అధ్యక్షుడిగా పదర నాయబ్ తాసీల్దార్ భీస్వానాయక్‌ను ఎన్నుకున్నారు. టీజీఆర్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ కమిటీ ఎంపిక చేశారు. ప్రధానకార్యదర్శిగా సీహెచ్ శివ, కోశాధికారిగా ఆదిత్య, అసోసియేట్ అధ్యక్షుడిగా అంజనేయులు, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా ఇందిర, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అనిల్‌కుమార్, ప్రచారకార్యదర్శిగా ఎండీసలీమ్, సభ్యులుగా శంకర్, హైమావతి, ఆదిత్య, పరమేశ్వర్, బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై విశ్వాసంతో అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ నేతలు, ఉద్యోగులకు ధన్యవాదములు తెలియజేశారు.

క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలి

ఉప్పునుంతల, డిసెంబర్ 21 : మండలకేంద్రంలో మండల స్థాయి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని శనివారం ఉప్పునుంతలకు వచ్చిన ఆర్డీవో మాధవికి యువకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. 15ఏండ్లుగా మండలస్థాయి క్రీడలు నిర్వహించడానికి క్రీడాప్రాంగాణం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. గతంలో క్రీడలు నిర్వహిస్తున్న టువంటి ప్రాంగాణమంతా అవసరాలను బట్టి ప్రభుత్వ భవనాలు నిర్మించడం జరిగిందని, ఇప్పుడు క్రీడలు నిర్వహించేందుకు ఎక్కడా క్రీడా ప్రాంగాణం ఏర్పాటు చేయకపోవడం వలన క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నారన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ ప్రమీల, యువకులు రేణయ్య, కృష్ణ, లక్ష్మయ్య, మహేశ్, శేఖర్‌గౌడ్, గోవిం డౌంగ్, నరేందర్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

చదువుపై ఏకాగ్రతే విజయానికి దిక్సూచి

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పిస్తున్న హన్మంత్‌రెడ్డి

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 21 : చదువుపై ఏకాగ్రతే విజయానికి దిక్సూచి రిటైర్డ్ ఆర్ఐవో హన్మంత్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని కొండనాగుల జ